# డైరీ




## భాగవతుల సుబ్రహ్మణ్యం

నేను ఆ వరండాలో, ఆ వాలు కుర్చీలో, ఆలోచనా ధోరణిలో పడి కొట్టుమిట్టాడుతోంటే ఎప్పుడొచ్చాడో ఆనందరావు అక్కడేఉన్న మరో కుర్చీలో కూర్చొని నావైపే చూడసాగాడు. నేను ఎంత ఆబ్సెంట్ మైండెడ్‌గా ఉన్నానంటే ఎదురుగా కూర్చున్న మరో వ్యక్తిని కూడా గమనించ నంతగా అనవచ్చు. దాన్ని ఏకాగ్రత అంటారో, అలౌకికస్థితి అంటారో నాకు తెలియదు గాని, అటువంటి స్థితిలో అచేతనంగా, నిర్నిమేషంగా ఆలోచిస్తున్నాను. వచ్చినవాడు నా ఆలోచనలకి అంతరాయం కల్గించకూడ దనుకున్నాడో యేమో, నిశ్శబ్దంగా కూర్చున్నాడు— ఎప్పటికైనా ఈ లోకంలోకి ఊడిపడతానేమోనని. ఇదంతా నా దృష్టి ఆ సవాలించంచడంలేదు. ఈ విధంగా భావిస్తున్నది ఆనంద వు.

...కాని నిజానికి ఆనందరావు రావడమూ, కూర్చోవడమూ, తదేకంగా నావైపు చూడడమూ అన్నీ నాకు తెలుసు. తెలిసి కూడా తెలియనట్లు, ఏదో దీర్ఘాలోచనలో పడిపోయినట్లు నటించసాగాను అంతకుముందు ఏదో యథాలాపంగా ఆలోచిస్తున్న మాట వాస్తవమే. కాని ఆనందరావు వచ్చాక మాత్రం నా ఆలోచనల్లో నటన ప్రారంభించాను. దీన్నిబట్టి మీకీపాటికి అర్థమయ్యే ఉంటుంది- ఆనందరావుతో నాకు సంభాషించడం ఇష్టంలేదని.

నాకున్న బహు కొద్దిమంది స్నేహితుల్లో ఆనంద్ అగ్రగణ్యుడే నిన్నటివరకూ. అయితే నిన్న ఆ నగ్నసత్యం తెలిశాక ఆనంద్ మీద నాకో దురభిప్రాయం ఏర్పడిపోయింది. అది నిజమా? కాదా? అనే విచక్షణ కూడా లేకుండా ఆనంద్‌మీద ఏహ్యభావం కలిగిపోయింది. కాని అందులో ఆలోచించడానికేం లేదు. వివరెన్ని దాచాలనుకున్నా ఆత్మీయుల దగ్గరా, స్నేహితుల దగ్గరా దాచలేరు. దాచాలనుకొన్నా దాగదు. ఆనంద్ సంగతి నిన్నటితో అర్థం అయిపోయింది. ఆ విషయాలన్నీ నాకు తెలీవనుకున్నాడో యేమో! వంగనాచిలా వచ్చి కూర్చున్నాడు. నేను ఏ వ్యక్తినైనా ఎంతగా మనసిచ్చి మాట్లాడతానో, మనసు విరిగిపోతే అంతగానే ఆ వ్యక్తిని ద్వేషిస్తాను. ఆనంద్‌ను గురించిన ఆ విషయాలు అతడు నాకేనాడూ చెప్పి ఉండలేదు.

అయితే నిన్న కాకతాళీయంగా ఆనంద్ నా దగ్గర దాచాలనుకున్న రహస్యాలన్నీ బయటపడిపోయాయి. అతడి నిజస్వరూపం తెల్సిపోయింది నాకు మనసు విరిగిపోయింది. అంతే! నేను ఆనంద్‌తో మాట్లాడదల్చుకోలేదు. అతడితో స్నేహానికి స్వస్తిచెప్పేద్దామని తీర్మానించుకున్నాను.

ఎప్పటికీ నేను ఆలోచనా స్రవంతిలోంచి బయటకు రాకపోవడం వలన విసుగెత్తిన ఆనందరావు రెండు మూడుసార్లు "భాస్కర్ భాస్కర్!" అని పిల్చాడు. నేను విన్నాను. విని కూడా విననట్టు ఊరుకొన్నాను.

వాడు వచ్చి పావుగంట అయివుంటుంది మరి బోర్ భరించలేక నా కుర్చీ దగ్గరగా వచ్చాడు. ఒక్క ఉదుటున చెయ్యి

పుచ్చుకొని కుర్చీలోంచి లేపి నిలబెట్టాడు. ఇంతకు ముందే స్నేహితుడిగా ఆనంద్ అతి చనువుగా మెలగడం వలన ఆ చర్యకు నేను కోపం వహించలేక పోయాను. ఆనంద్ ముఖంలోకి తీక్షణంగా చూసి చరచరా లోపలికి వెళ్ళిపోయాను. తెల మొహం వేసి ఆనంద్ నిలబడి పోయాడు ఈ రోజు నా ప్రవర్తన వింతగా ఉందేమిటి ?—అని అనుకొని ఉంటాడు. లోపలికి వద్దామా ? వద్దా ? అని క్షణం సేపు తటపటాయించాడు. మళ్ళీ ఏమను కున్నాడో ఏమోగాని గిరుక్కున వెనక్కి తిరిగి వెళ్ళి పోయాడు. కోపంగా స్కూటర్ స్టార్ట్ చేసి రెండు నిముషాల్లో మలుపు తిరిగి వెళ్ళి పోయాడు.

నాకు తెలిసినంతవరకూ ఆనందరావుకు ఆస్తిపాస్తులు అసల్లేవు. ఉద్యోగమా ? అదీలేదు. మరేం చేస్తుంటాడనా?— అని అడక్కండి—ఎందుకంటే నాకూ తెలీదు. ఏదో బిజినెస్ అంటాడు. అదేమిటో చెప్పడు. "నామీద నీకే మాత్రం నమ్మకమున్నా, సదభిప్రాయమున్నా నా స్వంతవిషయాలడక్కు భాయ్!" అంటాడు మనిషి మహా స్టైలిష్‌గా ఉంటాడు. ఎప్పుడూ రెడ్‌ఫోర్ట్ లాంటి ఖరీదైన సిగరెట్లు కాలుస్తాడు. స్కూటర్ మీద ఝామ్మని తిరుగుతూ ఉంటాడు. చాలా పొలైట్‌గా మాట్లాడతాడు. అన్నిటిని మించి ఆ పెదాలమీద ఎప్పుడూ చెరగని చిర్నవ్వుతో చాల కళగా కనిపిస్తాడు. ముఖ్యంగా సంభాషణా చతురుడు. అతనిలో ఆ గుణమేదేమో నచ్చటంకంటే బాగా ఆకర్షించింది. అదే మామధ్య స్నేహానికి కారణమై ఉండవచ్చు. ఈ స్నేహం ఈ మధ్యదేంకాదు. అప్పుడే మూడు నాలుగు సంవత్సరాలు దాటి ఉంటుంది.

ఒక్కొక్కప్పుడు కొన్ని కొన్నివిషయాలు చాలా చిన్నవిగానే కన్పిస్తాయి. అవెన్నో తీవ్రపరిణామాలకు దారి తీస్తుంటాయి. మొదట నేనూ ఆ విషయాన్ని చిన్నదిగానే ఊహించాను. కాని అది ఇప్పుడు ఊహించ లేనంతగా ఎదిగిపోయింది.

నిన్న నేను ఆనంద్ ఇంటికి వెళ్ళాను. అప్పుడువాడు ఇంట్లో లేడు. ఎక్కడ ఏం రాచ కార్యాలు వెలగ బెడుతున్నాడో ఏమో! వాడి మిసెస్ లోపలెక్కడో ఉన్నట్లుంది. మాగజైన్స్ ఉంటే తిరగేద్దామని చుట్టూ చూశాను. ఏమీ కన్పించలేదు. నాకు వాడి దగ్గర ఉన్న స్వతంత్ర్యం మూలాన ఆ యింట్లో ప్రతివస్తువుమీదా నాకుహక్కుంది.

ఆనంద్ బుక్ షెల్ఫ్ దగ్గరకెళ్ళాను. ఏవేవో పుస్తకాలు చిందరవందరగా ఉన్నాయి. వాడెప్పుడూ యింతే! పుస్తకాల్ని నే ఎంత ప్రాణంగా జాగ్రత్తగా ఉంచుతానో, వాడంత కేర్‌లెస్‌గా పారేస్తాడు. జాగ్రత్తగా అన్నీ సర్దేసి నాక్కావలసిన పుస్తకాన్నొక దాన్ని తీసుకోవాలనుకున్నాను. ఐదు నిముషాల్లో అన్నీ నీట్‌గాసర్దేశాను. నాక్కావలసిన పుస్తకంకోసం చూశాను. ఎర్రటి రెక్జిన్ కవర్డ్ బుక్ వన్నెంతో ఆకట్టుకొంది. తీసిచూద్దునుగదా! అది ఆనంద్ డైరీ...

నాకు ఒకరి వ్యక్తిగత విషయాలు కుతూహలంగా తెల్సుకోవాలనే దురలవాటు ఒకటుంది. అది నాలో వయసుతో పాటు పెరుగుతూవచ్చింది. ఒక్కొక్కప్పుడు "అది చెడ్డ అలవాటు! ఆదురలవాటుమానుకో!" అని మనసు తెగపోరుతూ ఉంటుంది. "నువ్వు నోర్ముయ్యవోయ్! నాయిష్టం! అయినా తెల్సుకుంటే తప్పేమిటి? పైగా వ్యక్తిగతంగా మనిషి నైజం బయట పడుతుంది. దాంతో స్నేహ వృక్షం మరింత పటిష్టంగా తయారౌతుంది!" అని నేను దాని నోరు నొక్కేస్తుంటాను. ఇప్పుడూ అదే సంఘర్షణ నాలో మొదలైంది. చివరికి నాలో బలహీనతే జయించింది. డైరీ!... అందులోనూ ముఖ్యంగా పర్సనల్ డైరీ ఆ వ్యక్తి అనుమతి లేనిదే అస్సలు చదవ కూడదు. కాని నేను ముందే చెప్పానుగా! చదవకుండా ఉండలేనని. డైరీ తెరిచాను సోఫాలో కూర్చొని పేజీలు తిరగెయ్య సాగాను. ఆనంద్‌లో రచనాపటిమకు ఆశ్చర్యపడ్డాను. చాలా ఇంటరెస్టింగ్‌గా రాశాడు. నిజాన్ని నిర్భయంగా రాసుకోగల ఆత్మ స్థైర్యం ఆనందరావుకు ఉన్నందుకు నేను తెగ అసూయపడిన మాట వాస్తవం.

ఫిబ్రవరి 4 : ఆమె రూపం నా హృదయంలో పదేపదే మెదులుతోంది. అనుక్షణం ఆమె తలపులే జ్ఞప్తికి వస్తున్నాయి. రక్త సిందూరం లాంటి ఎర్రటి ఎరుపు శారీతో, అదే రంగు మ్యాచింగ్ బ్లౌజుతో మెరిసి పోతూ, దివినుంచి భువికి దిగివచ్చిన దేవ కన్యలా... అలా... అలా... నా మనో ఫలకంపైకి వచ్చి శాశ్వతంగా స్థానం సంపాదించుకొంది. ఆ అనుభూతులు తల్చు కొంటే ఓహ్! ఏదో వెర్రి ఆనందం.

ఫిబ్రవరి 7 : రోజూ నా దినచర్యలో ఆమెని దర్శించడం ఒక భాగమైపోయింది. ఏవేవో భావాలు అల్లిబిల్లిగా అల్లుకొని మనసంతా చిందరవందర చేసేస్తున్నాయి. ఈ బాధ నేమంటారో నాకు తెలీదు. నేను భరించలేకుండా వున్నాను.

ఫిబ్రవరి 11 : మూడు రోజులైంది. సడన్‌గా ఆమె ఎక్కడా కన్పించడం మానేసింది... నాకు పరిచయమైన ఆమె తిరిగే ప్రాంతాలన్నీ చెడ వెదికాను... ఏమో! ఎక్కడికెళ్ళిందో! ఎక్కడికెళ్ళి వుంటుంది ? ఓహో! నా హృదయంలోకే వచ్చేసిందికదూ! మరి బయట ఎలా కన్పిస్తుంది ? ఏం పిచ్చిగాని.

ఫిబ్రవరి 16 : చాలా కాలమైనట్టుంది... ఇన్నాళ్ళూ ఎలా గడిపానా అన్పిస్తోంది! భావనామయ ప్రపంచంలో ఆమెతో విహారాలూ, డ్యూయెట్లూ... ఇంకా ఆపైన ఏవో తెలియని సుదూర ప్రాంతాలకు... ఆ తర్వాత... ఏమో! ఏమేమో!...

ఫిబ్రవరి 25 : సృష్టి వైచిత్ర్యం. ఈ రోజు పెళ్ళి చూపుల్లో ఆ అమ్మాయి నా క్కాబోయే భార్యగా వస్తుందని అనుకోలేదు. నాకు అసలు పెళ్ళిచూపు లంటేనే యిష్టంలేదు పైగా నేనిప్పుడో అమ్మాయిని ఆరాధిస్తున్నాను కనుక అసలు ఇష్టంలేదు. కాని నేను పిరికివాణ్ణి. నాన్న మాటకు ఎదురు చెప్పేంత ధైర్యం లేదు. అలాగని నా అభిప్రాయానికి విరుద్ధంగా నడుచుకోలేను. అయిష్టంగా ముళ్ళమీద కూర్చున్నట్టు కూర్చొన్నాను.. మొదటిరోజు ఆమె నే విధంగా చూశానో అదే బట్టల్లో అంతకంటె వెయ్యి రెట్లు అందంగా ... క్షణం క్రితం నాలో ఉన్న అసహనం, కోపం అన్నీ మాయమయిపోయి వాటి స్థానే తెలియని ఆనందం... వింత అనుభూతి... ఆశ్చర్యం... కాలం ఆగిపోతే బాగుండును. ఇక్కడే... ఇలాగే... ఎంతసేపైనా ఉండి పోవాలన్పిస్తోంది...

ఫిబ్రవరి 28 : ఎదురు చూసిన సుముహూర్తం దగ్గరపడుతోంది! మరో

డైరీ

వారం రోజుల్లోనే ఆమె నా అర్ధాంగి కాబోతోంది. అంటే నా సొంతం కాబోతోందన్నమాట ఆ రోజుతో ఆమె మీద నాకు సర్వాధికారాలూ వచ్చేస్తాయన్నమాట! బానే వుంది! టైం త్వరగా గడిచిపోతే! భగవంతుడా !... కాలం ఏమిటింత ఆలస్యంగా నడుస్తోంది?...

మార్చి 6 : ఏమని వ్రాసుకోను ఈ రోజు గురించి లైఫ్‌లో వైఫ్ వచ్చిన రోజు మర్చిపోలేని రోజు. జీవితం మలుపు తిరిగిన రోజు. ఇంతవరకు గడిచిన అనుభవాలు వేరు. రేపట్నుంచి జరగబోయేవి వేరు. పాత వాటికి గుడ్‌బై చెప్పేస్తూ... కొత్తవాటికి స్వాగతం పలుకతూ!...

మార్చి 16 : సుశీల! అబ్బ ఎంత చక్కని పేరు ? పెళ్ళై అప్పుడే పది రోజులు గడిచిపోయాయా ? ఇన్నాళ్లూ ఆగిపోయినట్టున్న కాలంపోటీ పడి నేడు పరుగులు తీస్తోందా ?... అలా సుశీ సన్నిధిలో... సర్వం మర్చిపోయి... లైఫ్ అంటే ఇదే !...

మార్చి 22 : ఎప్పటిలాగే ఈ రోజు కూడా బయటకు వెళ్ళాలన్పించలేదు. మరీ ఇంట్లోనే కూర్చుంటే అందరూ "భార్య కొంగునకట్టేసి కొని ఉంటుంది ! ఆమె కదలనిస్తేగా ! వీడు కదిలితేగా !" అనుకుంటారు—అని బయటకు బయల్దేరాను... కాని యింటి కొచ్చే సరికి అవాంఛనీయ సంఘటనలు ఎదురౌతాయని, అవి నా జీవితంలో తుఫాన్లు రేపుతాయని మాత్రం అనుకోలేదు. బహుశా ఈ సంఘటన ఈ రోజు జరగలేదని, జరిగినా అది మర్చిపోదామని ప్రయత్నించసాగాను.

మార్చి 26 : ఈగల్లా ముసురుకుంటున్నాయి ఆలోచనలు. ఆమె ప్రవర్తన ఎంతవింతగా ఉంది? ఎందుకలానటిస్తోంది? నాకు తెలియదనుకున్నదో ఏమో ! నాకు తెలిసిందన్న సంగతి ఆమెకి తెలిస్తే... ఎలాఫీల్ అవుతుందో ?... అయినా ఆమెలో ఆ ఆకర్షణఏమిటి ? నేను ఆమెకి తాళి గట్టిన భర్తనని లోకానికి తెలుసు ఈ మంగళ సూత్రం లైసెన్స్ మాటున పెళ్లి అనే తెరమాటున ఆమె డబుల్ గేమ్ ఆడుతున్నాదని నాకు తెల్సిపోయింది. కాని అది ప్రూఫ్ కావాలి. రెడ్ హాండెడ్‌గా యిద్దరూ పట్టుబడాలి. సుశీల ! హుం!

పేరెంత అందంగ ఉంది ?...గుణం కూడా అలాగే ఉంటుందని భ్రమ పడ్డాను. నో ! నో! నేను భ్రమపడుతున్నానా ? ఆ బాధలో ఇలా ఆలోచిస్తున్నానా ?... ఎందుకు బాధపడ్డం ? ఎవరికి ఎవరు ?

ఏప్రిల్ 2 : ఎంత ప్రయత్నించినా ఎందుకో మళ్ళీ చుట్టూ తిరిగి ఆమె గురించే ఆలోచిస్తోంది ఈ మనస్సు ఇంట్లో ఉండలేక పోతున్నా! అలాగని బయట కూడా తిరగలేక పోతున్నా ! తిరిగాను ! తిరిగాను ! రాత్రి అవుతోందనీ చీకటి రాబోతోందనీ హెచ్చరిస్తోంది సాయంత్రం. ఇంటికి వెళ్ళాను తలుపులన్నీ బిగించి ఉన్నాయ్ బెడ్‌రూం లోంచి గుసగుసలు... ... ఎవడువాడు ? ... ఎంత సాహసం ?... పెళ్ళయిన స్త్రీతో అందమైన సాయంకాలాలు సద్వినియోగం చేసుకోవాల్సింది నేనైతే ... వాడు ... ఎంత ధైర్యం?...

అస్పష్టంగా విన్పిస్తున్న మాటలు : "ఆయన ఇంత తొందరగా రారు ! నీ పని కానీయ్! అబ్బ! ఏమిటా ఆలస్యం?..."

తలుపులు దబదబ బాదాను. సావుగంట తర్వాత తలుపులు తీసింది. ఇంతసేపూ ఏం చేస్తున్నావని అడిగాను. ఏమీ చెప్పలేదు. చెంప ఛెళ్ళుమనిపించాను. కళ్లల్లో నీళ్ళు తిరుగుతూండగా మాట్లాడకుండా వంటింట్లోకి వెళ్ళిపోయింది. మౌనంగానే అన్ని పనులూ జరుగుతున్నాయి. ఒకటి రెండు సార్లు నేను మాట్లాడ్డానికి ప్రయత్నించినా ఆమె మాట్లాడలేదు. నాకు ఒళ్ళు మండిపోతోంది. కానీ, ఎన్నాళ్ళిలా ఉంటుందో చూద్దాం!

ఏప్రిల్ 6 : మళ్ళీ కథ పైనక్కి నడిచింది. నాల్రోజుల క్రిందట ఏటువంటి సంఘటన చూశానో ఈ రోజూ అదే జరిగింది. కోపం పట్టలేక పోయాను. ఆ ఆవేశంలో ఎంత గట్టిగా కొట్టానో, దేంతో కొట్టానో నాకే తెలియదు. బయటకు వెళ్ళిపోయాను.

* * *

సుశీల స్నానం చేసి వచ్చింది "ఓహో! మీరా! చాలా రోజులైనట్టుంది! మిమ్మల్ని చూసి! మళ్లీ నాళ్ళ తర్వాత




## గమనిక

మా పాఠకులు, రచయితలు తమ తమ రచనలు, ఉత్తరాలు పంపే టప్పుడు తపాలా రేట్లు జూన్ 1 నుంచి మారినవి అన్న విషయం గమనించాలి. ఉదాహరణకి "బుక్ పోస్టు" రేటు యిప్పుడు యిరవై ఐదు పైసలు. ఈ విషయం గమనించ కోరుతున్నాము. —సం.

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్తప్రయోగం,అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి,శుక్లనష్టము, నపుంసకత్వము,హెర్నియా, చర్మవ్యాధులు,పోస్టుద్వారా కూడా వైద్యంచేయబడును. వరిబీజము(బుడ్డ),మూత్రవ్యాధులు ఆపరేషన్ లేకుండ..రండి

డా॥ దేవర, ఫోన్ 551, మార్వాడి గుడి వద్ద, తెనాలి.
బ్రాంచి : 26, నార్త్ బోగ్‌రోడ్, మద్రాసు-17.

## సైకో - సెక్సో - థెరాపి

సంతానమునకు, గర్భనిరోధమునకు, సుఖ వ్యాధులు, బహిస్టు వ్యాధుల నివారణకు, వక్షోజ సౌందర్యంకొరకు, బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం, అంగం చిన్నదైనచో, నరముల బలహీనత పోగొట్టి వీర్యవృద్ధికి, వృద్ధాప్యములో యవ్వనశక్తి పొందుటకు, ధాతు పుష్టికి, ఇంకా అనేక ఆంతరంగిక సమస్యల పరిష్కారమునకు సంప్రదించండి.

డా॥ వై.వి యస్. మోహనరావు,
10-19-28, దుర్గగుడి టర్నింగ్, బ్రాహ్మణవీధి,
విజయవాడ—520001.

WHEN NATURE FAILS

New మరింతవిత్తు,పొడుగు కాగలరు Super 2మంది 8అం. వరకు పూర్తి) Height (For Super Heightness) మీరుగూపొడుగు పెరిగదలచుకుంటే ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మా ప్రొడక్ట్స్ HYTEX టాబ్లెట్స్ వాడండి. వయోపరిమితిలేదు. స్త్రీలు, పురుషులు కూడా పుచ్చుకోవచ్చు. HYTEX is a great name and meant for popular people I Phail (20 TABS.) Rs 7.50 advance By M.O 3 Phails (60Tabs) Rs. 15/ money order by advance
M/S. VICTORIA COMMERCIAL COY
Beat No. 1, Ambala Cantt-133001 (N.I)
Correspond in English (AMW/2/79)

వచ్చారు. కూర్చోండి కాఫీ తెస్తాను!" వచ్చింది వచ్చినట్టే వెళ్ళిపోయింది.

ఇదేమిటి? చిత్రంగా ఉంది! ఎంత సంసారపక్షంగా ఉంది! ఈమెనన్ని చిత్రహింసలు పెడతాడా రాస్కెల్! ఈమెను చూస్తే అమాయకురాలిలా కూడా కన్పిస్తోంది.

నాకు మాత్రం అయోమయంగా ఉంది మళ్ళీ డైరీలో తలదూర్చాను.

ఏప్రిల్ 14: మరో కొత్త అమ్మాయి కోసం అన్వేషిస్తున్నాను ఈ మధ్య బరువైన జేబులేవీ తగలడం లేదు. గర్ల్ దొరకపోవడంచేత బోర్‌గా ఉంది...

.. ఈ మాటలు చదువుతూ హఠాత్తుగా నేను ఆగిపోయాను మళ్ళీ మళ్ళీ చదివాను అయితే ఆనంద్ పిక్‌పాకెటా ? పైగా త్రాగుడలాంటి వ్యసనపరుడా? నాకు నమ్మబుద్ధి కాలేదు కానీ ఏ మనిషీ నాకు తెల్సినంతవరకు డైరీలో ఆత్మకథ లాంటి అద్దంలో అబద్ధాలు రాసుకొని ఆత్మవంచన చేసుకోలేడు. అయినా వ్యక్తిగత స్వవిషయాలు రాసుకొనేవాడు అబద్ధం ఎందుకు రాస్తాడు? నిజమే అయి వుంటుంది! తరువాత ..

.. నిన్న మార్కెట్ సెంటర్‌లో తగిలిన జిడ్డు మొహం జేబులో వంద రూపాయలే ఉన్నాయి తెల్లారేసరికి వందా గోవిందా!

ఏప్రిల్ 19: కరువుతీరేలా దొరికింది ఇన్నాళ్ళకు. నేను ఒకే రోజు నా జీవితంలో ఇంత డబ్బు కళ్ళ జూళ్ళేదు. పర్సు కూడా ఖరీదైనదే! పాపం పూర్ ఫెలో.

ఆ సందులోకి కొత్త పిట్టలు వచ్చాయని జయంతి చెప్పింది ఉత్సాహంగా వెళ్ళిన నాకు మోసమే జరిగింది. ఆ ... ఈ మోసగాడినే మోసగించింది. మోసం! దగా! ఒకరొకరు అన్యాయంచేస్తే వారిని వచ్చేట్లో ముంచే వాళ్ళొకరు ఆ ప్రక్కనే ఉంటారు. ప్రతివాడూ ఎప్పుడో ఒకప్పుడు మోసపోతాడు. తాడిదన్నే వాడుంటే వాడి తల దన్నేవాడు తప్పకుండా ఉంటాడు.

... తరువాత ఇలా ఎన్నోపేజీలు ఆనందరావు రాసలీలలు వర్ణించుకుంటూపోయాడు. కథ పెరుగుతున్న దృష్ట్యా వాటిని ఇక్కడ పేర్కొనడం సముచితమూ, సమంజసమూ కాదు. పైగా అవి పచ్చిగా వెల్లడి చేయదగినంత సభ్యతగానూ లేవు. క్యారెక్టర్ అర్థం అవడానికి ఆ మాత్రం చాలదూ! ...

సుశీల కాఫీ తీసుకొని వచ్చి ఎదురుగా కూర్చొంది నాకు చదవడానికి వీలుపడలేదు. పుస్తకాన్ని షెల్ఫ్‌లో పెట్టేసి "వస్తాను!" అని చెప్పేసి బయటకు వచ్చేశాను. నిన్నరాత్రంతా ఆనందరావును గురించే ఆలోచనలు ఆనందరావు ఇలాటి వాడా ? అని బాధ పడ్డాను.

* * *

నెలరోజులు గడిచిపోయాయి ఆనందరావు నేను యింట్లో లేనప్పుడు రెండు మూడుసార్లు వచ్చాడని తెల్పింది కానినేను ఆనంద్ గురించి ఇంట్లో ఏమీ చెప్పలేదు.

ఆవారం 'ప్రజాసుధ' వారపత్రికలో 'సుశీల చచ్చిపోయింది' కథ ప్రచురించబడింది. ఆ కథ చదివి నేను ఒక్కసారిగా ఆశ్చర్యపోయాను ఎందుకంటే ఆనంద్ డైరీలో రాసిన ప్రతిమాటా పొల్లుపోకుండా అందులో, ఆ కథలో తేదీలతో సహా రాయబడి ఉంది. కథారచయిత పేరుకోసం కథ క్రింద చూశాను. "మేఘమాల" అని ఏదో కలంపేరులా ఉంది.

వెంటనే ఆ పత్రిక పుచ్చుకొని ఆనంద్ దగ్గరకు పరుగెత్తాను. అంతవరకూ ఆనంద్‌తో విరోధభావం పెంచుకున్నానన్న సంగతి కూడా ఆ క్షణంలో నేను మర్చిపోయాను.

నేను వెళ్ళేసరికి ఆనంద్ ప్రింటయిన కథను డైరీతో పోల్చి చూసుకుంటున్నాడు- ఏమైనా మార్పులూ చేర్పులూ జరిగాయేమోనని-"రండి సార్ రండి! బహుకాల దర్శనం. రెండు మూడు సార్లు మిమ్మల్ని కలుద్దామని వచ్చాను. మీరు లేరు! ఏమిటి విశేషం?" అంటూ ఆనందరావే పలకరించాడు.

## నువ్వు

విస్పోటంగా పుట్టిన పాపానికి
ఇచ్ఛాశక్తులతో
న్యూనతల్ని అధిగమించటమే
నీకు భద్రత, ఆధిక్యత
నీ సృజనాత్మక జీవన శైలి
ఒక నిరంతర నిష్కృతి.

పి. వి. కృష్ణారావు.

నేను స్తబ్దుడనై పోయాను. ఆనంద్ కూడా నాలాగే స్నేహం వదిలేసి ఉంటాడని అనుకున్నాను. ఆనంద్‌ని అపార్థం చేసుకున్నందుకు నేనెంతో బాధ పడ్డాను ఇలా రాసుకోవడం నాకు సిగ్గుగానే ఉంది. మూడేళ్ళ స్నేహాన్ని ముప్పై పేజీల మేటర్‌తో చదివి విరమించుకున్న నేను — 'బాధపడ్డాను' అనేమాట ఎంత తేలిగ్గా అనేశాను

విషయమంతా విన్న ఆనంద్ ఒక్కసారి పెద్ద పెట్టున నవ్వాడు "మాస్టారూ! మీరూ పప్పులో కాలేశారన్నమాట! అయినా చూశారా మాష్టారూ! ఇన్నాళ్ళ మన స్నేహ జీవితంలో మీరు నన్ను అర్థం చేసుకున్నది యింతేనా! డైరీ చదివారేగాని, అది పాతదో కొత్తదో కూడా చూడలేదన్నమాట.

ఇదుగో చూడండి! ఇది 1966 నాటి డైరీ థ్రిల్లింగ్‌గా ఉంటుందని, పైగా తేదీలు సరిగ్గా కథకు సరిపోవాలని డైరీలో నేను వ్రాసిన కథను "నా క్యారెక్టర్"గా మీరు భావించారన్నమాట. కాకతాళీయంగా కథానాయిక పేరు కూడా సుశీల కావడంతో మీ అనుమానం మరింత బలపడి ఉంటుంది!" అన్నాడు ఆనంద్.

ఈకథలో నేను నాపాత్రని ఎంతోగొప్పగా చిత్రించాలనీ, చిత్రించాననీ అనుకున్నా! కాని నేను ఎన్నోరెట్లు ఎన్నో మెట్లు ఆనంద్ కంటె దిగువన ఉన్నానన్న సంగతి ఈసంఘటనతో స్పష్టమైంది. మాట్లాడలేక మౌనంగా ఊరుకున్నాను.

"చూడండి మాష్టారూ! నాకేం ఉద్యోగమూ లేదు. నేను చదువుకున్న చదువు, నా డిగ్రీ నాకేమీ ఉపకారం చెయ్యలేకపోయింది. బియ్యే లిట్! బట్ జాబ్ నిల్! ఆంగ్ల సాహిత్యం కాచి వడబోశాను. కాని ఏం లాభం! చివరికీ బిజినెస్సులో సాహిత్య వ్యాపారం చేస్తున్నాను మాష్టారూ! ఇలాటి పని చెయ్యడం నాకూ బాధగానే ఉంది! కాని ఏం చెయ్యను మాష్టారూ! పుట్టిన పాపానికి బ్రతికి బట్ట కట్టాలికద! నా పరిజ్ఞానం చివరికీ విధంగా పనికొచ్చింది!" అని పచ్చి నిజం చెప్పేస్తున్న ఆనంద్ అందనంత ఎత్తుకు ఎదిగిపోతూ ఉంటే అధః పాతాళంలోకి దిగిపోతున్న నా మెడ స్ట్రెయిట్‌గా నిలబడలేక క్రిందికి వాలిపోయింది!